RNI NO : TELTEL/2023/88524

మెదక్ టైమ్స్ దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 307
శనివారం, అక్టోబర్ 24, 2026 , పేజీలు - 4 వెల : 2/-

మంచిమాట

గెలవాలన్న స్ఫూర్తితో పోరాడు...
ఓడినా తట్టుకోగలవు.
గెలిచి తీరాలనే అహంతో పోరాడకు...
ఓడిపోతే తట్టుకోలేవు.

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య
సమన్వయం పెంచాలి


- దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానం, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకుంటామని వెల్లడి
- హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించినట్లు ప్రకటన



హైదరాబాద్ :దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పర స్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచి ంచారు. హైదరాబాద్‌లోని 'ఇం టిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంట ర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎస్‌ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు.

విభజన శక్తులపై
ఐక్యంగా పోరాడాలి

- వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి



న్యూ ఢిల్లీ : విభజన శక్తులకు వ్యతిరేకంగా సమాజాన్ని ఏకం చేయాలని, ఆత్మనిర్భరత వైపు పౌరులను ప్రేరేపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో తలెత్తుతున్న రుగ్మతలు, కొత్త సవాళ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దిల్లీలోని భారత మండపంలో అక్టోబర్ 23 నుంచి 25 వరకు జరగనున్న చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. చిన్మయ మిషన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, అదొక ఆలోచనా విధానమని కొనియాడారు. భారత్ సంస్కృతికి జన్మస్థలమని, దేశ ఉనికికి పునాది అని ప్రధానమంత్రి అన్నారు.

ఇందిరమ్మ టవర్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
కీలక ఆదేశాలు

- హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్ల కోసం యుద్ధప్రాతిపదికన భూములు గుర్తించాలని ఆదేశం
- మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం
- ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సూచన
- లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసి పారదర్శకత పాటించాలని స్పష్టం



హైదరాబాద్: హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రతిపాదించిన ఇందిరమ్మ టవర్ల నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హై దరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో కలిసి 'క్యూర్' ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్యూర్ పరిధిలో మూడు దశల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మిం చనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ



హైదరాబాద్, అక్టోబరు 23 : నక్సల్స్ సమస్య 1980లో ఉండేదని.. ఇందుకోసం గ్రేహౌండ్స్ ఏర్పాటు చేశామని.. ఈ విభా గానికి దేశవ్యాప్తంగా ప్రాముఖ్యం ఉందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. నక్సల్స్ సమస్య తగ్గిపోయిన తర్వాత గతంలో హైదరాబాద్‌లో బ్లాస్టులు జరిగాయని.. అప్పుడు అక్టోపస్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇటీవల జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ ఏర్పాటైందని అన్నారు. రెండేళ్లలో 824 మంది లొంగిపోయారని.. 302 ఆయుధాలను అప్పగించారని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 36వ రైజింగ్ డే పరేడ్‌ను (శుక్రవారం) నిర్వహించారు. అమీన్‌పూర్‌లోని టీజీ ఎస్పీఎఫ్ సెక్యూరిటీ అకాడమీలో ఈ వేడుకలు జరిగాయి.

హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్



హైదరాబాద్: శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.ఈ ప్రణాళిక అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను సందర్శించి, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు, ఏయే ప్రమాణాలు పాటిస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ అభివృద్ధిలో ఎస్పీఎఫ్ పాత్ర కీలకం

కీలక సంస్థలకు ఎస్పీఎఫ్ ప్రత్యేక భద్రత కల్పించింది..
భద్రత వ్యవస్థ బలాన్ని ఆయుధాలతో కొలువలేం..



హైదరాబాద్, అక్టోబరు 23 : రాష్ట్ర అభివృద్ధిలో ఎస్పీఎఫ్ పాత్ర కీలక మని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానిం చారు. తెల ంగాణను సురక్షిత రాష్ట్రం గా తీర్చి దిద్దాలని సూచించారు. హై దరాబాద్‌లో తెలంగాణ స్పెషల్ ప్రొటె క్షన్ ఫోర్స్ 36వ రైజింగ్ డే పరేడ్‌ను (శుక్రవారం) నిర్వహించారు. అమీన్ పూర్‌లోని టీజీ ఎస్పీఎఫ్ సెక్యూరిటీ అకాడమీలో ఈ వేడుకలు జరిగాయి. ఈ పరేడ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, టీజీఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, హోం ప్రిన్సిపాల్ సెక్రటరీ శిఖా గోయల్ హాజరయ్యారు. 36వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. టీజీ ఎస్పీఎఫ్ సిబ్బంది క్రమశిక్షణ, సేవాస్ఫూర్తిని ప్రత్యక్షంగా చూస్తున్నానని, సంతోషంగా ఉందని తెలిపారు.'ప్రభుత్వం ప్రజల భద్రతపై బాధ్యతగా వ్యవహరిస్తోంది. 30 సంవత్సరాల విశిష్ట ప్రయాణంలో టీజీ ఎస్పీఎఫ్ పాత్ర వెలకట్టలేనిది. కీలక సంస్థలకు ప్రత్యేక భద్రతను ఎస్పీఎఫ్ కల్పించింది. సచివాలయం, శాసనసభ హైకోర్టు, నాగార్జునసాగర్, ప్రధాన దేవాలయాలు, ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల వద్ద, కేంద్ర ప్రభుత్వ కీలక సంస్థల్లో సెక్యూరిటీగా ఉంది. మీ నినాదం ప్రగతికి రక్షణ.. భద్రత ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. ప్రతి అంశంలో మౌలిక అవసరం భద్రత, ప్రజల భద్రతే అభివృద్ధికి పునాది. జైపూర్, యాదాద్రి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో భద్రత ఎస్పీఎఫ్‌దే.. మీ కృషి మరువలేనిది. విద్యుత్ కేంద్రాలతో వెలుగులు వస్తాయి... వెలుగులు కాపాడే బాధ్యత ఎస్పీఎఫ్‌దే. 35 సంవత్సరాల్లో భద్రతలో చాలా మార్పులు వచ్చాయి' అని భట్టి విక్రమార్క తెలిపారు.

సరాక ఫ్యాక్టరీ ప్రమాదం.. కార్మికుల మృతికి ?
ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం



సంగారెడ్డి జిల్లా, అక్టోబరు 23 : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని సరాక పరిశ్రమలో గ్యాస్ లీకేజీ కారణంగా ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుదర్శన్, బాలాజీ అనే ఇద్దరు కార్మికులు ఊపిరాడక మృతి చెందారు. ఈ ప్రమాదంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీ శ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలిపా రు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిం చాలని, మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమల్లో ఇలాంటి ఘటను జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారుకార్మికుల ప్రాణాలతో చెలగాటం..నాడు సిగాచి.. నేడు సరాక పరిశ్రమలో ప్రమాదాలు జరిగాయని హరీశ్‌రావు వెల్లడించారు.

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య
రహస్య ఒప్పందం

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనన్న మహేశ్ గౌడ్
- పార్లమెంట్‌లో ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ మద్దతిచ్చిందని విమర్శ
- కాళేశ్వరంపై కిషన్ రెడ్డి సీబీఐ విచారణ హామీ ఏమైందన్న మహేశ్ గౌడ్



హైదరాబాద్: తెలంగాణలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ), భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఒక్కటేనని, వచ్చే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసే పోటీ చేస్తాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గురువారం నిజామాబాద్ అర్బన్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని మహేశ్ గౌడ్ విమర్శిం చారు. త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు బీఆర్ఎస్ ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకపో వడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొ న్నారు. ముందుగా బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించిన తర్వాత, బీఆర్ఎస్ కేవలం నామమాత్రంగా అభ్యర్థులను బరిలోకి దింపుతుందన్నారు.పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని, బీజేపీతో ఆ పార్టీకి ఉన్న సన్నిహిత సంబంధాలకు ఇదే నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపిస్తామని గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన ప్రకటన ఏమైందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా నిలదీశారు.

దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే
రోజులు వస్తున్నాయి

- దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా
- కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం



హైదరాబాద్:
దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు.

కూటమిలో సీట్ల సర్దు'పాటు'

- చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమైన పవన్‌కల్యాణ్, మాధవ్



అమరావతి: స్థానిక పోరులో సీట్ల లెక్కలు కూటమి నేతలకు అసలు పరీక్షగా మారాయి. ఆశావహుల , రెబల్స్‌బెడద,మిత్రపక్షాలడిమాండ్ల మధ్య సీట్లసర్దుబాటుపైచంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ కసరత్తు చేస్తున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో ఎవరికి ఎంత వాటా? స్థానిక బలాబలాల ప్రాతిపదికన పంపకాలుఎలాఉండబోతున్నాయి? అన్నది ఇప్పుడు కూటమి రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పవన్‌తో భేటీ తర్వాత చంద్రబాబు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ ప్రత్యేకంగా సమావేశమవడంతో సీట్ల సర్దుబాటుపై చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది.

పేదలపై ప్రతాపం..
బడా బిల్డర్లకు వత్తాసు

● సెట్ బ్యాక్ లు గాల్లోకి.. నాలుగు అంతస్తుల నిర్మాణం జోరుగా సాగుతున్నా 'టౌన్ ప్లానింగ్' చోద్యం!

● కాకతీయ స్కూల్ ఎదురుగా నిబంధనలకు పాతర వేసి అక్రమ నిర్మాణాలు

● ఓనర్లకో న్యాయం.. బిల్డర్లకో న్యాయమా? జీహెచ్ఎంసీ అధికారుల తీరుపై భగ్గుమంటున్న కాలనీవాసులు





అమీన్‌పూర్, అక్టోబర్ 23:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. సామాన్యుడు ఇల్లు కట్టుకుంటే నిబంధనల పేరుతో కొలతలు వేస్తూ ముప్పుతిప్పలు పెట్టే అధికారులు, బడా బిల్డర్లు చట్టాలను గాల్లోకి వదిలేసి అంతస్తుల మీద అంతస్తులు లేప తున్నా కళ్లుండి చూడలేని కబోదుల్లా వ్యవ హరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివి జన్ పరిధిలోని గ్రీన్ మెడోస్ వైపు వెళ్లే మార్గంలో, కాకతీయ స్కూల్ ఎదురుగా బిల్డర్ల అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతు న్నాయి. కనీస సెట్ బ్యాక్ (స్థలం హద్దులు) కూడా వదలకుండా నిబంధనలను పూర్తిగా తొక్కిపెట్టి ఏకంగా నాలుగు అంతస్తుల భారీ భవనాన్ని బిల్డర్ తమ ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్నారు. ఇంత బాహాటంగా నిబంధనల ఉల్లంఘన జరుగు తున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు మౌనం దాల్చడం పలు అనుమానాలకు తావిస్తోంది. సామా న్యుడిపై కొరడా.. బిల్డర్‌కు వరమాఇదే గల్లీలో, సదరు అక్రమ నిర్మాణానికి పక్కనే గతంలో ఓ సాధారణ ఇంటి యజ మాని అవ సరం కొద్దీ పై అంతస్తు వేస్తే.. అధికారులు క్షణాల్లో వాలిపోయి అత్యుత్సా హంతో కూల్చి వేశారు. కానీ, అదే ప్రాంతం లో, కాకతీయ స్కూల్ ఎదురుగా బిల్డర్ సెట్ బ్యాక్ నిబంధనలను కాలరాస్తూ, అనుమతు లకు విరుద్ధంగా నాలుగు అంతస్తులు లేపు తుంటే మాత్రం అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వెనుక మతలబు ఏమిటని స్థానికులు ఘాటుగా నిలదీస్తున్నారు. బడా బిల్డర్లకు ఒక న్యాయం.. రెక్కలకష్టంతో గూడు కట్టుకునే సామాన్య ఓనర్లకు మరో న్యాయమా అంటూ కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీగా ముడు పులు చేతులు మారడం వల్లే అధికారులు ఈ అక్రమ నిర్మాణాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే బహిరంగ చర్చ సాగుతోంది. విజిలెన్స్ విచారణకు కాలనీవాసుల డిమాండ్
కాకతీయ స్కూల్ ఎదురుగా నిబంధనలు గాలికొదిలేసి నిర్మిస్తున్న ఈ అక్రమ భవనంపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, విజిలెన్స్ బృందం వెంటనే రంగంలోకి దిగాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సామాన్యుల నిర్మాణాలను కూల్చిన రీతిలోనే, ఈ నాలుగు అంతస్తుల అక్రమ భవనాన్ని కూడా తక్షణమే సీజ్ చేసి కూల్చివేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో టౌన్ ప్లానింగ్ అధికారుల పక్షపాత వైఖరికి, అవినీతికి వ్యతిరేకంగా వార్డు కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

రెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను
పరిశీలించిన అధికారులు





● ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు సేకరణ - త్వరగా పూర్తి చేయాలని ఆదేశం

చేగుంట అక్టోబర్ 23 డేట్ టుడే న్యూస్
చేగుంట మండలంలోని రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులు శుక్రవారం పరిశీలించారు.హౌసింగ్ పీడీ మాణిక్యం , చేగుంట తహసీల్దార్ బాల్ లక్ష్మి, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, గ్రామంలో పర్యటించి ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభించని లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన వివరాలను సేకరించారు.అనంతరం పీడీ మాణిక్యం మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సమీనా సుల్తానా పాల్గొన్నారు. లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బీర్లు తాగించి కిడ్నాప్ చేసి



మంచిర్యాల జిల్లా :అక్టోబర్ 23
లక్ష్మట్టిపేట్ మెదక్ టుడే న్యూస్)
నాకు నాలుగు బీర్లు తాగించి, నన్ను బెదిరించి జగన్ మోహన్ రావు వర్గంలో చేర్చుకున్నారని జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ వర్గీయులు తనకు బలవంతం గా 4 బీర్లు తాగించి, కిడ్నాప్ చేసి . హైదరాబాద్ కు తీసుకుని వెళ్ళుతుండగా మార్గమధ్యంలో తాను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు కాల్ చేయగా, తనను ఎమ్మెల్యే రక్షించినట్లు వివరించారు. తాను బ్రతికి ఉన్నంత వరకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతోనే ఉంటానని వెల్లడించారు. అనంతరం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ ప్రేమ్ సాగర్ రావును మానసికంగా దెబ్బ తీయాలనే ధోరణితో నియోజకవర్గంలో కొందరు కుట్రలు చేస్తున్నారన్నారు. జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కిడ్నాప్ చేశారన్నారు. ప్రతి ఒక్కరికి పదవులు రావడానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేసిన కృషి మరచిపోయారని మండిపడ్డారు. మా నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే బాగుండదని హెచ్చరించారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే రండి చూసుకుందాం అని సవాల్ విసిరారు. అంతేకాకుండా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు ఈ చీలికల వ్యవహారాన్ని పట్టించుకోవడం లేదని వాపోయారు. బీజేపీ,బీఆర్ఎస్ ల సహకారంతోనే కాంగ్రెస్ పార్టీని చీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో శ్రీనివాస్ ను కిడ్నాప్ చేసిన పలువురి పైన ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో జెండా వెంకటాపూర్ సహకార సంఘం చైర్ పర్సన్ చల్లా నాగభూషణం, మంచిర్యాల, లక్షేట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు రామగిరి బానేష్, అక్కల వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు పూదరి తిరుపతి, నాయకులు త్రిమూర్తి, షాహిద్ అలీ, ఆరీఫ్, పింగళి రమేష్, నర్సయ్య, వెంకటస్వామి గౌడ్, పూర్ణ చందర్ రావు, నలిమేల రాజు,బానేష్, వెంకటేష్,సందెల సురేష్, గోప రమేష్, నల్లపు పోచమల్లు,సురేష్ నాయక్, ముక్రం జా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర అమీన్‌పూర్ పెద్ద చెరువులో ఘనంగా నిమజ్జనం

●17 ఏళ్లుగా కొనసాగుతున్న తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు

● సింగర్ నిర్మల రాథోడ్ ఆటపాటలు, మహిళల నృత్యాలతో మార్మోగిన వీధులు

●హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







అమీన్‌పూర్,అక్టోబర్ 23:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ గ్రామంలో దసరా శరన్నవరాత్రోత్సవాల ముగింపు వేడుకలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక కోలాహలం నడుమ అత్యంత వైభవంగా ముగిశాయి. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో, టీపీఆర్ యువసేన నేతృత్వంలో గత 17 సంవత్సరాలుగా నిరంతరాయంగా నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా శ్రీ దుర్గా భవాని అమ్మవారి శోభాయాత్ర, నిమజ్జన మహోత్సవం స్థానిక భక్తులకు కన్నులపండువగా సాగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ జానపద గాయని నిర్మల రాథోడ్ ఆలపించిన భక్తి గీతాలు, ఆటపాటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నిర్మల రాథోడ్ పాటలకు అనుగుణంగా మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని చేసిన కోలాటాలు, దాండియా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సాంస్కృతిక కళాకారుల ప్రదర్శనలు, పోతు రాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, యువ కుల నృత్యాలతో అమీన్‌పూర్ పురవీధులన్నీ దుర్గా మాత నామస్మరణతో మార్మోగాయి. అనంతరం అమీన్‌పూర్ పెద్ద చెరువులో అమ్మవారి విగ్రహాన్ని భక్తిప్రవత్తులతో నిమ జ్జనం చేశారు. ధర్మానికి, భక్తికి నిదర్శనం దుర్గా మాత ఆరాధన: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 'దసరా పండుగ అంటేనే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. మన సంస్కృతి, సంప్రదాయాలకు ఇటువంటి ఉత్సవాలు నిలువుట ద్దాలు. శరన్నవరాత్రులు ప్రజల్లో భక్తిభావాన్ని పెంచడమే కాకుండా, సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయి. అమ్మవారి దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి' అని ఆకాంక్షించారు. 17 ఏళ్లుగా నిర్విఘ్నంగా ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఉత్సవాన్ని దిగ్విజయం చేసిన ప్రజలకు ధన్యవాదాలు: తుమ్మల పాండురంగారెడ్డికార్యక్రమ నిర్వాహకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో అమీన్‌పూర్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గత 17 సంవత్సరాలుగా శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలను ప్రజాదరణతో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ పిలుపునందుకొని శోభాయాత్రకు, నిమజ్జన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేసిన ప్రతి ఒక్క భక్తుడికి, స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పటాన్చెరు నియోజవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి ఆదర్శ్ రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్ , మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, బిజిలి రాజు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, తలారి రాములు, కొలను బాల్ రెడ్డి, ప్రమోదర్ రెడ్డి, దాసు యాదవ్, టీపీ ఆర్ యువసేన సభ్యులు, మహిళలు, చిన్నారులు,యువకులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆకస్మిక సందర్శన





జగిత్యాల జిల్లా :మెట్ పల్లి
అక్టోబర్ 23 (మెదక్ టుడే న్యూస్)
కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను, మరియు ప్రభుత్వ ఆసుపత్రిని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు. ముందుగా మెట్పల్లి బస్టాండ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే బస్టాండ్ పరిసరాలను పరిశీలించి, అక్కడి పారిశుద్ధ్య నిర్వహణపై ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెట్పల్లి బస్టాండ్ నుంచి ప్రతిరోజూ సుమారు 20 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని, ఇంత పెద్ద సంఖ్యలో ప్రయాణికులు వచ్చే బస్టాండ్‌ను నిత్యం పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఈ బస్టాండ్ ప్రస్తుతం పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా లేదని, అదనపు బస్ ప్లాట్‌ఫాంల ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ విషయమై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా కలిసి అదనపు ప్లాట్‌ఫాంల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేస్తానని తెలిపారు. బస్టాండ్‌లోని మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రయాణికులకు నిరంతరం నీటి సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి సౌకర్యం, ప్రయాణికులు కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు, బస్టాండ్ ఆవరణలో చెత్త పేరుకుపోకుండా నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. అనంతరం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో మందుల లభ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని సందర్శించి పరిశీలించారు.

త్రివిధ దళాల సమన్వయంలో సీడీఎస్ కీలక భూమిక

● కె.ఎస్.పి.పి. ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న నితిన్ ఎ. గోఖలే





పటాన్‌చెరు, అక్టోబర్ 23:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

భారతదేశ రక్షణ రంగంలోని త్రివిధ దళాలను సమన్వయం చేయడంతో పాటు ప్రభుత్వానికి ఏకోన్ముఖంగా సైనిక సలహాలు ఇవ్వడం, దళాల నైపుణ్యాన్ని పెంపొందించడంలో త్రివిధ దళాధిపతి (చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ – – సీడీఎస్) కీలక భూమిక పోషిస్తున్నారని భారత్ శక్తి గ్రూపు వ్యవస్థాపకుడు, ఎడిటర్–ఇన్–చీఫ్ నితిన్ ఎ. గోఖలే అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి)లో 'రేపటి యుద్ధాలకు సన్నద్ధం: త్రివిధ దళాల నుంచి ఒకే పోరాట శక్తిగా' అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.గోఖలే భారతదేశ ఉన్నత రక్షణ వ్యవస్థ పరిణామక్రమాన్ని వివరిస్తూ, లార్డ్ ఇస్మే ప్రతిపాదించిన మూడు అంచెల నిర్మాణం, జాతీయ భద్రతా దళం (ఎన్.ఎస్.జీ) ఏర్పాటు గురించి చర్చించారు. కార్గిల్ సమీక్షా కమిటీ సిఫార్సులు, సీడీఎస్ ఏర్పాటుకు సంబంధించి 2019 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనతో సహా రక్షణ సంస్కరణలలోని కీలక మైలురాళ్లను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. 2020 జనవరి 1న భారత దేశపు మొట్టమొదటి సీడీఎస్ నియామకం, సైనిక వ్యవహారాల శాఖ (డీఎంఏ) ఏర్పాటు గురించిన వివరాలను కూడా తెలియజేశారు.సీడీఎస్ పాత్ర గురించి, చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ (సీఓఎస్సీ) అధ్యక్షునిగా, డీఎంఏ కార్యదర్శిగా, త్రివిధ దళాల అధిపతిగా సీడీఎస్ బాధ్యతలను గోఖలే వివరించారు. ఈ సంస్థాగత మార్పులు, సాయుధ దళాల మధ్య త్రివిధ దళాల ఏకీకరణ (థియేటరైజేషన్), అధిక కార్యాచరణ సమన్వయానికి పునాది వేశాయని ఆయన పేర్కొన్నారు.ఈ ఉపన్యాసం రక్షణ పరివర్తనలోని కీలక రంగాలను పరిశీలించింది. వాటిలో పోరాట సామర్థ్యాన్ని పెంచడం, మానవశక్తి, వనరులను ఉత్తమంగా వినియోగించుకోవడం, ఆధునీకరణ, స్వదేశీకరణ, మానవ వనరుల సంస్కరణలు, సాయుధ దళాలలో మహిళల భాగస్వామ్యం, వలసవాద వారసత్వాలను పరిష్కరించడం, జాతీయ భద్రతా ప్రయత్నాలను బలోపేతం చేయడం వంటి ఉన్నాయి. త్రివిధ దళాల ప్రధాన కార్యాలయాలలో తేడాలు, కార్యాచరణ అవసరాలు, సైనిక, పౌర పరిపాలనా నిర్మాణాల సమన్వయం వంటి ఏకీకరణకు ఎదురయ్యే ఆచరణాత్మక, సంస్థాగత సవాళ్లను కూడా గోఖలే ప్రస్తావించారు.త్రివిధ దళాలు ఏకోన్ముఖంగా ముందుకెళ్లే మార్గాన్ని గోఖలే వివరిస్తూ, సమీకృత థియేటర్ కమాండ్లను స్థాపించడం, వాయు రక్షణ, సంయుక్త కమాండ్ నిర్మాణాలను ఏకీకృతం చేసి కార్యాచరణలోకి తీసుకురావడం, 2047 నాటికి సాయుధ దళాల కోసం ఒక దీర్ఘకాలిక దార్శనికతను అభివృద్ధి చేయడం, సంయుక్త సిద్ధాంతాలను రూపొందించడం, త్రివిధ దళాలకు ఆదేశాలు, సూచనలు జారీ చేయడం, సంబంధిత ఏజెన్సీలను విస్తరించడం వంటి వాటి ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.భారతదేశ ఉన్నత రక్షణ సంస్థపై ఆపరేషన్ సింధూర్ ప్రభావాలను, చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ యొక్క కేంద్రీకృత పాత్రను గోఖలే విశదీకరించారు. సీడీఎస్ వ్యవస్థలోని లోటుఎట్టను విశ్లేషిస్తూ, డొమైన్ నైపుణ్యం, ప్రభుత్వ నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యాన్ని కీలక బలాలుగా ఆయన గుర్తించారు. నేర్చుకోవలసిన విషయాలు, సంస్థాగత పక్షపాతాలు, పరిపాలనా పనిభారం వంటివి బలహీనతలుగా విశ్లేషించారు. విధాన నిర్ణయాలలో మరింత సన్నిహిత భాగస్వామ్యం, తక్కువ సమయం వల్ల తలెత్తే అవకాశాలలతో పాటు, వివిధ సేవల మధ్య సమన్వయం, సంస్థాగత సహకారాన్ని బలోపేతం ఆవశ్యకతను ఆయన ప్రస్తావించారు.
ఉపన్యాసం ముగిశాక నిర్వ హించిన ముఖాముఖిలో గోఖలే, విధాన రంగ నిపుణులుగా ఎదగాలనుకుంటున్న ఔత్సాహిక విద్యార్థులతో సంభాషించి, వారి ప్రశ్నలకు ఓపికగా సమాధానమిచ్చారు. కె.ఎస్.పి.పి. డీన్, ఐక్యరాజ్య సమితిలో భారతదేశ మాజీ శాశ్వత ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ కూడా ఈ ఉపన్యాస కార్యక్రమానికి హాజరయ్యారు.

దరఖాస్తులకు ఆహ్వానం



● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్,అక్టోబర్,23,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
మెదక్ జిల్లాలో ఆయుష్ ఆధ్వర్యంలో జాతీయ ఆయుష్ మిషన్ లో వివిధ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వా నిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శు క్రవారం ప్రకటనలో తెలిపారు.ఆయుష్ మెడి కల్ ఆఫీసర్ 3, ఫార్మసిస్ట్ పోస్ట్ 1, సైకో సోషల్ కౌన్సిలర్ 1, యోగ ప్రొఫెషనల్ పోస్ట్ 1, మల్టీ పర్పస్ వర్కర్ పోస్టు 2, లకు 18 సంవత్సరాల నుండి 44 సంవ త్సరాల వయ సు గల అభ్యర్థుల అర్హులని, ఈనెల 26 - 10- 2026 నుంచి 31-10-2026 తేదీ లోపు కలెక్టర్ కార్యాలయంలోని డి ఎం అండ్ హెచ్ ఓ కార్యక్రమంలో దర ఖాస్తు లు సమ ర్పించాలన్నారు.అర్హత , జీత భత్యాలు వివ రాల కోసం అందుబాటులో ఉన్నాయని వెబ్సై ట్లో సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రక టనలో పేర్కొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా
ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

● ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి:
● అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్



మెదక్,అక్టోబర్,23,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
ఖరీఫ్ 2026--27 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అదనపు కలె క్టర్ (రెవెన్యూ) సంబంధిత శాఖల అధికా రులు, ధాన్యం కొనుగోళ్లలో భాగస్వాములైన అన్ని వర్గాల ప్రతినిధులతో శుక్రవారం కల క్టరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ధాన్యం కొనుగోళ్లను సజావుగా ,పారదర్శకంగా నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పిం చాలని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాం టి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగో ళ్లకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపా రు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరి ంచాలని అధికారులకు సూచించారు.ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోళ్లను విజ యవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలి




● ఎల్ నీ నో పై అప్రమత్తంగా ఉండాలి
● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్,అక్టోబర్,23,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
జిల్లా రైతాంగం ఆరుతడి పంటల సాగు వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.శుక్రవారం నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట గ్రామంలో క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంట పొలాలు ఎండి పోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఎల్ నీ నో పై అప్రమత్తంగా ఉండాలని,జిల్లా రైతాంగం వచ్చే రబి సీజన్ కోసం ఆరుతడి పంటల వైపు దృష్టిసారించి, నీటి అవసరం ఎక్కువగా ఉన్న వరికి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.ఎల్ నీ నో ప్రభావం వల్ల ఎండుతున్న పంటలను కాపాడు కోవాల న్నారు.ప్రత్యామ్నాయ పంటలైన కుసుమ, ఆయిల్ ఫామ్ మొదలగు పంటలకు ప్రభు త్వం సబ్సిడీతోపాటు, అనేక పథకాల ద్వారా ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఆయిల్ ఫామ్ వేయడం ద్వారా అంతర పంటల తో అధిక ఆదాయం లభిస్తుందన్నారు.ఎల్ నీ నో ప్రభా వం పై అప్రమత్తత కోసం రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించబడుతుం దన్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్,వ్యవసాయ , ఉద్యాన వన శాఖ అధికారులు ప్యాట చిన్న చింత కుంట సర్పంచ్‌సరిత మహేష్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

పసి ప్రాణాలతో చెలగాటం

● దాదాపు పది రోజులుగా వ్యాక్సిన్ల ఇవ్వక చిన్నారుల ఆరోగ్యంపై నీలినీడలు
● నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల ధర్నాతో స్తంభించిన వైద్య సేవలు
● గూగుల్‌లో, ప్రభుత్వ వెబ్‌సైట్లలో తప్పులతడకగా అధికారుల ఫోన్ నంబర్లు
● వైద్య ఆరోగ్య శాఖకు మంత్రి ఉన్నా.. క్షేత్రస్థాయిలో పాలన సున్నా



వికారాబాద్,అక్టోబర్,23, మెదక్ టుడే న్యూస్:
పసిపిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతు న్నారా. చిన్నారులకు సకాలంలో అందాల్సిన టీకాల విషయంలో ఇంత నిర్లక్ష్యమా దాదాపు పది రోజులుగా వ్యాక్సిన్లు అందుబాటులో లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెం దుతున్నారనే ఆరోపణలు వికారాబాద్ జిల్లాలో వైద్యశాఖ పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవ నెత్తుతున్నాయి. ఒకవైపు నేషనల్ హెల్త్ మిష న్ ఉద్యోగుల ధర్నాతో వైద్య సేవలకు అంత రాయం ఏర్పడిందనే విమర్శలు వినిపిస్తు ండగా, మరోవైపు చిన్నారులకు నిర్దీత షెడ్యూ ల్ ప్రకారం టీకాలు అందకపోవడం ఆందో ళన కలిగిస్తోంది. ఆరోగ్యశాఖ మంత్రి, కమి షనర్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజా రోగ్యాన్ని కాపాడాల్సిన శాఖలోనే ఇలాంటి దుస్థితి నెలకొంటే సామాన్యులు ఎవరిని ఆశ్రయించాలి.?

వ్యాక్సిన్లు ఎక్కడ.? బాధ్యత ఎవరిది.?

చిన్నారులకు వయస్సు, టీకా షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్లు అందించడం ప్రజారోగ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన బాధ్యత. టీకాలు అందుబాటులో లేకపోవడం లేదా సేవలకు అంతరాయం ఏర్పడటంతో తల్లిద ండ్రులు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడడానికి బాధ్యులెవరు. దాదాపు పది రోజులుగా వ్యాక్సిన్ల లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదన్న ఆరోపణలపై ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా వైద్యశాఖ అధికారులు వెంటనే స్పంది ంచాల్సిన అవసరం ఉంది. సిబ్బందితో సమ స్య ఉంటే కారణాలేమిటి. ఇతర సిబ్బం దిని ఎందుకు సమకూర్చలేకపోయారు. ప్రత్యామ్నా య ఏర్పాట్లు ఎందుకు చేయ లేదు ఈ ప్రశ్నలకు ఆరోగ్యశాఖ కమిషనర్ సమాధా నాలు చెప్పాలని ప్రతిపక్ష నాయకులు డిమా ండ్ చేస్తున్నారు.టీకాల షెడ్యూల్‌పై తల్లిద ండ్రులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. టీకా అందుబాటులో లేకపోతే తదుపరి మోతాదు ఎప్పుడు వేయించుకోవాలి, ఎక్కడ అందుబాటులో ఉంది అనే వివరాలను వైద్య సిబ్బంది తెలియజేయాలి. కానీ అలాంటి కనీస సమాచారం లేకపోవడంతో తల్లిదం డ్రులు ఆందోళన నెలకొన్నది. ఆలస్యమైన టీకాను ఎప్పుడు వేయించుకోవాలో వైద్యుల సలహా తీసుకోవాలి. చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో కొంచెం కూడా నిం ర్లక్ష్యానికి తావుండకూడదు. కానీ వికారాబాద్ జిల్లాలో తీవ్ర నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగుల ధర్నా.. ప్రజలకు తప్పని తిప్పలు

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల ధర్నా కారణ ంగా వైద్య సేవలు స్తంభించాయన్న విమర్శలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతే. అదే సమయంలో అత్యవసర వైద్య సేవలు, చిన్నారుల టీకాలు, గర్భిణులకు అందాల్సిన సేవలు నిలిచిపోకుండా చూడా ల్సిన బాధ్యత కూడా ఉన్నత అధికారులదే. ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూ డంలో జాప్యం జరిగితే దాని ప్రభావం చివరకు సామాన్య ప్రజలపై పడుతుంది. విధులు, సేవలు, బాధ్యతల మధ్య సమన్వ యం సాధించడంలో వైద్యశాఖ యంత్రాంగం విఫలమైందా అన్న అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి.

గూగుల్‌లో తప్పు నంబర్లు.. ప్రభుత్వ వెబ్‌సైట్లలోనూ గందరగోళమేనా.?

వైద్య ఆరోగ్యశాఖ అధికారులను సంప్రది ంచేందుకు ప్రయత్నించే ప్రజలకు గూగుల్లో సరైన వివరాలు, ఫోన్ నంబర్లు అందుబా టులో లేకపోవడం మరో సమస్యగా మారిం దన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐటీ రంగంలో దూసుకుపోతున్నాము అని చెప్పే ప్రభుత్వం ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కనీస వివరాలు అధికారుల ఫోన్ నెంబర్లను గూగుల్లో ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. గూగుల్‌లో కనిపించే కొన్ని సంప్రదింపు వివ రాలు, ప్రభుత్వ వెబ్‌సైట్లలో ప్రచురించిన అధికారుల ఫోన్ నంబర్లు తప్పుగా ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. కొన్ని నెంబర్లు అధిక ారులు అసలు ఫోనే ఎత్తరని మరి అలాం టప్పుడు ప్రభుత్వ అధికారుల ఫోన్ నెంబర్లు ఎందుకు వెబ్సైట్లో పెడుతున్నారు కమిషనర్లకే తెలియాలి. ఫలితంగా ఫిర్యాదు చేయాలన్నా, వ్యాక్సిన్ల లభ్యత తెలుసుకోవాలన్నా వైద్య సేవలపై సమాచారం పొందాలన్నా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్లలో అధికారుల వివరాలు ప్రచురించడం మాత్రమే సరిపోదు. ఆ నం బర్లు పనిచేస్తున్నాయా. సంబంధిత అధికారి అందుబాటులో ఉన్నారా. బదిలీలు జరిగిన ప్పుడు వివరాలను అప్‌డేట్ చేస్తున్నారా. ఉన్న అధికారులు ఫోన్ ఎందుకు ఎత్తడం లేదు. ప్రజల ఫోన్లను అధికారులు ఎందుకు ఎత్తరు. అనే అంశాలపై కమిషనర్, చీఫ్ సెక్రటరీల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. కానీ అలాంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏ శాఖలో లేకపోవడం ప్రజల కర్మగా భావిస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడని సంప్రదింపు వ్యవస్థ ఉన్నా, లేనట్టే కాదా.? డిజిటల్ పాలన పేరు తో వెబ్‌సైట్లు నిర్వహిస్తున్నప్పుడు వాటిలోని సమాచారం వాస్తవాలకు అనుగుణంగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

మంత్రి ఉన్నా.. పాలన ఎక్కడ.

ఆరోగ్యశాఖకు మంత్రి ఉన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్, ఉన్నతాధికారులున్నారు. ప్రతి జిల్లా స్థాయిలో యంత్రాంగం ఉంది. అయినా ప్రజలకు కనీస వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అన్న సమీక్ష ఎక్కడ ఉంది ప్రజల ఫిర్యాదులపై జవాబు దారి తనం ఒక్క అధికారికైనా ఉందా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యాక్సిన్ల సరఫరా, ఉద్యోగుల సమస్యలు, ప్రజలకు సమాచారం అందించే వ్యవస్థలో లోపాలు ఒకేసారి వెలుగులోకి వస్తే అది సాధారణ సమస్యగా కొట్టిపారేయలేం. శాఖలో సమన్వయం కొరవడిందా. క్షేత్రస్థాయి పరిస్థితులను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారా.? ప్రజల ఇబ్బందులు ప్రభుత్వానికి చేరుతున్నాయా.? అన్నది తేలాల్సి ఉంది.

తక్షణ చర్యలు తీసుకుంటారా.?

వికారాబాద్ జిల్లా వైద్యశాఖ అధికారులు ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల ధర్నాతో ఏర్పడిన సమ స్యలపై వ్యాక్సిన్ల నిల్వలు, సరఫరా పరిస్థితిపై స్పష్టమైన ప్రకటన చేయాలి. పెండింగ్‌లో ఉన్న టీకాల పంపిణీకి కార్యాచరణ ప్రక టించి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూనే ప్రజారోగ్య సేవలు నిరంతరాయంగా కొన సాగించేలా చర్యలు తీసుకోవాలి. గూగుల్, ప్రభుత్వ వెబ్‌సైట్లలో ఉన్న అధికారుల సంప్రదింపు వివరాలను పరిశీలించి సరి చేయాలి.చిన్నారుల ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రాధాన్యమా. లేక అధికారుల నిర్లక్ష్యానికి బలికావాల్సిందేనా. వికారాబాద్ జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై జిల్లా కలెక్టర్, వైద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి వా స్తవాలను ప్రజల ముందుంచాలి. ప్రజారోగ్యం విషయంలో జాప్యానికి తావులేదు. పసిపిల్లల టీకాల విషయంలో ప్రతి రోజు విలువైనదే, బాధ్యత వహించాల్సిన ఉన్నత అధికారులు ఇకనైనా మేల్కొంటారా.

మంజీరా లోమునిగి ఇరువురు మృతి



పాపన్నపేట,అక్టోబర్,23,మెదక్ టుడే న్యూస్:
మంజీరా నదిలో స్నానం ఆచరుంచడానికి వెళ్ళి ఇరువురు మృతి చెందిన సంఘటన శు క్రవారం మండల పరిధిలోని పాడ్చెన్ పల్లి మంజీరా చెక్ డ్యాం వద్ద చోటుచేసుకుంది. కుటింబికులు పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కంబాల స్వప్న వద్దకు చికోడ్ గ్రామానికి చెందిన మంజల (30)గురువారం నిద్ర చేసేందుకు తన అక్క స్వప్న వద్దకు రాగ శుక్రవారం కుటుంబీకులు అందరు కలిసి అక్క వ్యవసాయక్షేత్రం వద్ద కు వెళ్ళి మంజీరా చెక్ డ్యాం వద్దకు చేరుకొని స్నానం ఆచరిస్తుండగా ప్రమాద వశాత్తు స్వప్న ఇరువురు పిల్లలు కంబాల స్ఫూర్తి (14)మంజుల ముగ్గురు పిల్లలు నీటిలో మునిగి పోతుండడంతో ఈ విషయం గమ నించిన కుటింబీకులు వెంటనే పిల్లను కాపా డడానికి చీరల సహాయం తో ముగ్గరు పిల్లల

ను కాపాడగా మంజుల, స్ఫూర్తి నీటిలో మునిగిపోయారు దింతో కుటింబికులు గ్రామ స్థుల సహాయం తో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికి తీసి వెంటనే పాప న్నపేట పోలీసులకు పిర్యాదు చేయడం తో పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ పం చనా మా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని తెలిపారు.

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన క్యూ.ఆర్.టీ సిబ్బంది

● ఏడుపాయలఆలయంలో అప్రమత్తంగా వ్యవహరించిన మెదక్ పోలీసులు



పాపన్నపేట,అక్టోబర్,23, మెదక్ టుడే న్యూస్:
ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి దర్శనానికి వచ్చి తప్పిపోయిన నాలుగేళ్ల బాలుడిని మెదక్ జిల్లా పోలీసుల క్యూ.ఆర్.టీ సిబ్బంది సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. బాన్సువాడకు చెందిన మోహన్, సంధ్య దంపతులు శుక్రవారం ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈ క్రమంలో వారి నాలుగేళ్ల కుమారుడు మోక్షిత్ తప్పి పోయాడు.ఆలయ ప్రాంగణంలో బాలుడు ఒంటరిగా ఏడుస్తూ కనిపించడంతో అక్కడ విధుల్లో ఉన్న మెదక్ క్యూ.ఆర్.టీ సిబ్బంది వెంటనే స్పందించి బాలుడిని చేరదీశారు. అనంతరం బాలుడి వివరాలను తెలుసుకుని తల్లిదండ్రులను గుర్తించి, వారి చెంతకు చేర్చే ందుకు చర్యలు తీసుకున్నారు. తమ కుమా

రుడు సురక్షితంగా తిరిగి దొరకడంతో తల్లిద ండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.రద్దీ ప్రదేశాల్లో చిన్నారుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను ఒంటరిగా వదిలిపెట్ట వద్దని సూచించారు. విధి నిర్వహణలో సమ యస్ఫూర్తితో స్పందించి బాలుడికి భద్రత కల్పి ంచిన క్యూ.ఆర్.టీ సిబ్బందిని అభిన ందించారు.

కేసీఆర్‌కు ఎప్పుడు ఓటు వేయాలా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు కేటీఆర్



హైదరాబాద్ : గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. అడ్డ మైన మాటలు, అడ్డమైన ప్రచారం చేసి కాం గ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవా రం ఆయన అంబర్‌పేటలో బీఆర్ఎస్ కార్యక ర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడా రు.రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. కేసీఆర్‌కు ఎప్పుడు ఓటు వేయాలా అని ప్రజ లు ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కరెంట్ లేక రైతులు గోస పడుతున్నారు. తాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర వుతున్నాయి. వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ నిండా ముం చిందని మండిపడ్డారు. పరిపాలన చేతకాక ప్రజలకు ఏమీ చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారు. ఎల్‌నినో ప్రభావంపై 10 నెలల ముందే ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.పక్క రాష్ట్రాలు, దిగువ రాష్ట్రాలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని ప్రాజెక్టులను నింపుకు న్నాయి.తెలివిలేని రేవంత్ రెడ్డి..తెలివిలేని రేవంత్ రెడ్డి మాత్రం ప్రాజెక్టులను నింపలేదని

పేర్కొన్నారు. కాళేశ్వరం పంపులు ప్రారంభిస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని, తాను చేసిన అబ ద్ధాలు ప్రజల ముందు తేలిపోతా యని రేవ ంత్ రెడ్డి కుట్ర చేశారు. మేడిగడ్డ కూలిపోయి ందంటూ తప్పుడు ప్రచారం చేశారు. కాంగ్రెస్ వాళ్లే మేడిగడ్డను కూల్చార న్నారు. రాహుల్ గాంధీని తీసుకొచ్చి మేడిగడ్డ కూలిపోయిం ంటూ అబద్ధాలు చెప్పించా రన్నారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరని కేటీఆర్ తెలిపారు.రేవంత్ రెడ్డి దున్నపోతు ఇనిందంటే.. కిషన్ రెడ్డి దూడను కట్టేయ మంటారు. కేసీఆర్‌పై విమర్శలు చేసే విష యంలో కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటవుతాయి. పిచ్చోడి చేతిలో రాయిలా పాలన సాగుతోంది. మరో ఏడాది రేవంత్ రెడ్డి హడావుడి ఉంటుందని, ఆ తర్వాత కేసీ ఆర్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. తెల ంగాణలో లూటీ పాలన నడుస్తోంది. తెలం గాణలో తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం. చూస్తున్నాయని చెప్పారు

పోలీసు పరికరాలు, విధులపై విద్యార్థులకు అవగాహన

● ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్





మెదక్,అక్టోబర్,23,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
పోలీసు శాఖ విధులు, నేరాల నియంత్రణలో వినియోగించే పరికరాలు, ప్రజల భద్రత కోసం అందించే సేవలపై విద్యార్థులకు అవ గాహన కల్పించేందుకు జిల్లా పోలీసు కార్యా లయ ప్రాంగణంలో నిర్వహించిన ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలను విద్యార్థులకు ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను వివరిం చారు. బాంబ్ డిస్పోజల్ (బీడీ) బృందం వినియోగించే పరికరాలు, అనుమానాస్పద పేలుడు పదార్థాలను గుర్తించడం, ప్రమా దాలను నివారించడంలో వాటి పాత్రను అధి కారులు వివరించారు.అనుమానాస్పద వస్తు వులు కనిపిస్తే వాటిని తాకకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అదేవిధంగా, డాగ్ స్క్వాడ్ పనితీరును ప్రత్యక్షంగా వివరించారు. నేర పరిశోధనలో నిందితుల ఆచూకీ గుర్తించడం, పేలుడు పదార్థాలను గుర్తించడం వంటి విధుల్లో శిక్షణ పొందిన పోలీసు జాగిలాలు అందించే సేవలను తెలియజేశారు. పోలీసు శాఖలోని వివిధ విభాగాల పనితీరును విద్యా ర్థులు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడు తూ.అత్యవసర పరిస్థితుల్లో 112 ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ ద్వారా పోలీసు సహాయం, అగ్నిమాపక సేవలు, వైద్య అత్యవసర సేవలు వంటి సేవలను ఎలా పొందవచ్చో విద్యారు లకు వివరించారు.ఆపద సమయంలో ఆల స్యం చేయకుండా 112కు ఫోన్ చేసి సహా యం కోరాలని సూచించారు. అలాగే, ఆప దలో ఉన్న పిల్లలకు సహాయం అందిం చేం దుకు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.సైబర్ నేరా లు, పోక్సో చట్టం, బాలల హక్కులు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

అపరిచితులతో వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను తెరవవద్దని సూచించారు. బాలలపై వేధిం పులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.అత్యవ సర పరిస్థితుల్లో 112కు, పిల్లల రక్షణకు సంబంధించిన సమస్యల్లో 1098కు సమా చారం అందించాలని, సైబర్ మోసాలు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నేరాల నివారణకు పోలీసు శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నేడు చేగుంటలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

చేగుంట మండలంలో నేడు ఎమ్మెల్యే విస్తృత పర్యటన - మెదక్ కలెక్టరేట్ లో అభివృద్ధి పనులపై సమీక్ష

చేగుంట అక్టోబర్ 23 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలంలో నేడు (శనివారం) పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయం తెలిపింది. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నేడు చేగుంట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 9:30 గంటలకు చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్



టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలను ఎమ్మెల్యే అందజేస్తారు. యువతను ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ టోర్నీలో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేస్తారు.అనంతరం ఉదయం 10:15 గంటలకు ఉల్లితిమ్మాయిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను ప్రారంభిస్తారు. గ్రామంలో చీకటి సమస్యను తొలగించేందుకు వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఉదయం 11:00 గంటలకు చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో జరిగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారు. ఈ పథకం కింద అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని అందజేస్తారు.మధ్యాహ్నం 3:00 గంటలకు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేగుంట, నార్సింగి మండలాల అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించే ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో రెండు మండలాల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు, నిధుల మంజూరుపై చర్చించనున్నారు.

ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం కోరింది.

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా పోటీలు: మంత్రి శ్రీహరి



హైదరాబాద్, అక్టోబరు 23 :

తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ రూపొంది స్తునా న్నామని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. డిసెంబర్ 11వ తేదీ నుంచి 22వ తేదీ వరకు తెలం గాణలో ఖేలో ఇండియా పోటీలు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు.

(శుక్రవారం) ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఖేలో ఇండియా నిర్వహణను తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని వెల్లడించారు.గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. 27 క్రీడాంశాల్లో ప్రతిభ ఆధారంగా క్రీడాకారుల ఎంపిక చేస్తామని వివరించారు. ఎంపిక ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, పోషకాహారం అందించడంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని మార్గనిర్దేశం చేశారు. స్టేడియాలు, క్రీడా పరికరాలు, మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.క్రీడాకారులకు వైద్య సహాయం, వసతి, రవాణా సదుపాయాలు కల్పించాలని దిశానిర్దేశం చేశారు. దేశానికే ఆదర్శంగా ఖేలో ఇండియా పోటీల నిర్వహణ ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

క్యూవీఎస్ఈ యాప్‌తో జాగ్రత్త!



వరంగల్ క్యూవీఎస్ఈ (క్వాంటమ్ వెస్ట్ స్టాక్ ఎక్సేంజ్) యాప్ ద్వారా ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు జరుగుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర సైబర్ క్రైం విభాగాలు హెచ్చరిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత సూచించారు. సైబర్ నేరగాళ్లు యాప్‌లో ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఇన్‌స్టాల్ చేసుకోవాలని మొబైల్‌ఫోన్ యూజర్లను ఏమార్చుతున్నారని తెలిపారు.భారతదేశ డబ్బును ఫైనాన్స్ ఎక్ఛేంజ్ ద్వారా క్రిప్టో కరెన్సీగా మార్చి పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారని, అలా చేస్తే 1 శాతం లాభం వస్తుందని నమ్మిస్తున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు సంబంధించి తెలంగాణలో ఇప్పటికే 52 కేసులు నమోదయ్యాయన్నారు. అత్యాశకు పోయి కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దన్నారు. సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ

హైదరాబాద్, అక్టోబరు 23 : నక్సల్స్ సమస్య 1980లో ఉండేదని.. ఇందుకోసం గ్రేహౌండ్స్ ఏర్పాటు చేశామని.. ఈ విభాగానికి దేశవ్యాప్తం గా ప్రాముఖ్యం ఉందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. నక్సల్స్ సమస్య తగ్గిపోయిన తర్వాత గతంలో హైదరాబాద్‌లో బ్లాస్టులు జరిగాయని.. అప్పుడు అక్టోపస్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇటీవల జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ ఏర్పాటైందని అన్నారు. రెండేళ్లలో 824 మంది లొంగిపోయారని.. 302 ఆయుధాలను అప్పగించారని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 36వ రైజింగ్ డే పరేడ్‌ను ఈరోజు (శుక్రవారం) నిర్వహించారు. అమీన్‌పూర్‌లోని టీజీ ఎస్పీఎఫ్ సెక్యూరిటీ అకాడమీలో ఈ వేడుకలు జరిగాయి. ఈ పరేడ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీజీపీ ఆనంద్, టీజీఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, హోం ప్రిన్సిపాల్ సెక్రటరీ శిఖా గోయల్ హాజరయ్యారు. 36వ ఆవిర్భావ దినోత్సవం



సందర్భంగా అందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ ఆనంద్ మాట్లాడారు. డ్రగ్స్‌పై పోరాటానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు. .ఇప్పుడు డ్రగ్స్‌పై పోరాటానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశామని డీజీపీ ఆనంద్ వెల్లడించారు. డీజీ స్థాయి అధికారి దీనికి హెడ్‌గా ఉంటారని ప్రస్తావిం చారు. దేశ విదేశాల్లో నేరగాళ్ల కోసం ప్రత్యేక ఆపరేషన్లు చేశారని తెలిపారు. ఇందుకు గాను కేంద్ర హోం శాఖ అవార్డు ఇచ్చిందని అన్నారు. సైబర్ నేరాల కట్టడికి సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని వివరించారు. ఇటీవల సీఎస్‌బీ చేసిన ఎఫర్ట్‌కి కేంద్ర హోం శాఖ అవార్డు ఇచ్చిందని తెలిపారు. డయల్ 112 నంబర్‌ను బలోపే తం చేశామని వివరిం చారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా ప్రకృతి విపత్తుల్లో సమర్థవంతంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. పోలీసులు వినియోగించే యాప్స్‌ను పూర్తిగా ఏఐ బేస్డ్‌గా మార్చేసి ్ంజూఖతీఎ పేరుతో అప్‌డేట్ చేశామని తెలిపారు. స్త్రీల భద్రతకు మహిళా భద్రత విభాగం పనిచేస్తోందని వివరించారు. అలాగే, టీ-సేఫ్ యాప్‌ను రూపొందించామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు.డ్రగ్స్‌కు బానిసైన వారికోసం సన్మిత: డీజీపీ సలీంకర్ణాటకలో 'మనే మనేగే పోలీస్' పేరుతో సీనియర్ సిటిజన్, పేద ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు కర్ణాటక డీజీపీ ఎంఏ సలీం తెలిపారు. మొత్తం కోటి మందికి పైగా ప్రజల సమస్యలను పోలీసు సిబ్బంది పరిష్కరించినట్లు వివరించారు. ప్రత్యేక మొబైల్ నంబర్‌ను ఏర్పాటు చేసి వాటికీ అత్యవసర సహాయం అందేలా చూస్తున్నామని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారికోసం 'సన్మిత' పేరుతో సెంటర్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా సహకారంతో డ్రగ్స్ కట్టడికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ ప్రధాన సమస్య అని... రద్దీని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. 'అస్త్ర' పేరుతో ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేశామని కర్ణాటక డీజీపీ సలీం పేర్కొన్నారు.

12 లక్షల కార్లు విడుదల చేసే కాలుష్యంతో సమానం

హైదరాబాద్: మహానగరంలో ఇతర ప్రాంతాల ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటుంటే, జవహర్‌నగర్ నివాసితులు మాత్రం నగరం అంతటి నుంచి వచ్చే వ్యర్థాల దుర్వాసనను భరించాల్సిన దుస్థితి నెలకొంది. సుమారు 1.5 కోట్ల జనాభా కలిగిన భాగ్యనగరం, ఈ డంపింగ్ యార్డుపైనే ఆధారపడి, అక్కడే చెత్తను పారబోయడమే అందుకు ప్రధాన కారణం. చెత్త, దుర్వాసన సమస్యతో జవహర్‌నగర్ పరిసర గ్రామాల్లోనూ భయాందోళనలు పెరుగుతున్నాయి. అయితే అధికారులు మాత్రం దీని వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్?రంజన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి ఇటీవల డంపింగ్ యార్డు సమీపంలోని ప్రాంతాలను సందర్శించారు. కానీ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. ఈ ప్రాంతం నుంచి వెలువడుతున్న ప్రమాదకరమైన మీథేన్ వాయువు వ్యాప్తిపైన అధ్యయనం చేయించి, నిజాన్ని తేల్చేందుకు కూడా ప్రయత్నాలు



చేయలేదు.రోజుకు 3,000 టన్నుల వ్యర్థాల పెరుగుదలనగర శివార్లలో ఆధునిక, దుర్వాసన వెదజల్లని వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలోని ప్యారానగర్, దుండిగల్, అలాగే రంగారెడ్డి జిల్లాలోని ఖానాపూర్, యాచారం గ్రామాల్లో భూ సర్వేలు కూడా నిర్వహించారు. అయితే స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఈ ప్రక్రియ అక్కడితో నిలిచిపోయింది.దీనికి బదులుగా జవహర్‌నగర్‌లో రెండు, దుండిగల్‌లో ఒకటి చొప్పున వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఇవి రోజుకు 2,500 టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేస్తున్నా, జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు మాత్రం భారం తగ్గడం లేదు. గతంలో రోజుకు 7,500 టన్నులుగా ఉన్న వ్యర్థాల ఉత్పత్తి, ప్రస్తుతం 10,500 టన్నులకు పెరిగింది. మరోవైపు రంగారెడ్డి జిల్లాలోని సిద్ధాపూర్‌లో అత్యాధునిక వ్యర్థాల రీసైక్లింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా అక్కడే ఆగిపోయింది.కార్బన్ డయాక్సైడ్ కంటే 86 రెట్లు ప్రమాదకరంసెంటర్ ఫర్ సైనాన్షియల్ అకౌంటబిలిటీ (సీఎఫ్ఏ) వెల్లడించిన అంచనాల ప్రకారం, జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ప్రపంచవ్యాప్తంగా మీథేన్ ఉద్గారాలను విడుదల చేస్తున్న అతిపెద్ద చెత్త కేంద్రాల్లో నాలుగో స్థానంలో ఉంది. కార్బన్‌డయాక్సైడ్‌తో పోలిస్తే మీథేన్ 86 రెట్లు ఎక్కువ ప్రమాదకరమైంది. ప్రస్తుతం జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి గంటకు 5.9 టన్నుల చొప్పున మీథేన్ గాల్లోకి విడుదలవుతోంది. ఇది 12 లక్షల కార్ల ద్వారా వెలువడే కాలుష్యంతో సమానం.

తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు..!

హైదరాబాద్, అక్టోబరు 23 :

తెలంగాణ ప్రభుత్వం ఇక నుంచి ఇంటి వద్దకే మీ సేవా, ఆధార్ సేవలు తీసుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. అలాగే, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు ఇంటి వద్దే పొందే అవకాశం కల్పించనుంది. ఆధార్ నమోదు, వివరాల అప్‌డేట్ సేవలు కూడా ఇంటి వద్దకే తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మీ సేవా డోర్‌స్టెప్ ద్వారా డెలివరీకి తొలి నెలలోనే అపూర్వ స్పందన వచ్చింది. 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు 3,885 కాల్స్, 1100కు కాల్ చేసి లేదా మీ సేవా పోర్టల్ ద్వారా సేవలు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలుపుతున్నారు. క్యూల్లో నిలబడే అవసరం లేకుండా ఇంటి వద్దే సేవలు తీసుకువచ్చేలా కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జఖ=జు పరిధిలోని ప్రాంతాల్లోనే డోర్‌స్టెప్ సేవలు ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. బుక్ చేసుకున్న సేవల ఆధారంగా నిర్దేశిత రుసుములు చెల్లించాలనే షరతును విధించనుంది. తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఈ సేవలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేస్తోంది.

స్వీట్ షాపుల్లో టీజీ సేఫ్ తనిఖీలు.. ఫంగస్ ఉన్న మిఠాయిల గుర్తింపు



హైదరాబాద్, అక్టోబర్ 23: నగరంలోని పలు స్వీట్ షాపులపై టీజీ సేఫ్ ఫుడ్ వింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మొత్తం 12 బృందాలతో ఫుడ్ సేఫ్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో అపరిశుభ్ర పరిసరాల్లో స్వీట్లను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. లైసెన్స్ లేకుండానే కొన్ని స్వీట్ షాపులను నిర్వహిస్తున్నారని, అంతేకాకుండా గడువు ముగిసిన లైసెన్స్‌లతోనూ షాపులను నడుపుతున్నట్లు తనిఖీల్లో బయటపడింది.ఎక్స్‌పైరీ ముగిసిన స్వీట్లను తొలగించకుండా విక్రయానికి పెట్టడంతో పాటు గడువు ముగిసిన స్వీట్లను కొత్త స్వీట్ల తయారీలో కలుపుతున్నట్లు టీజీ సేఫ్ అధికారులు గుర్తించారు. పురుగులు, ఫంగస్ ఉన్న పళ్లీలు, స్వీట్లు విక్రయానికి ఉంచినట్లు తనిఖీల్లో తేలింది. తార్నాకలోని వీ/o.సుదర్శన్ రెడ్డి ఫ్యూర్ ఫీ స్వీట్స్‌కు టీజీ సేఫ్ అధికారులు దాడులు నిర్వహించారు.

పొదుపు సంఘాల మాటున అక్రమాలు – దొరికిపోతామనే భయంతో రూ. 40 కోట్లు వెనక్కి

హైదరాబాద్:పట్టణ ప్రాంతాల్లో పేదరికాన్ని నిర్మూలించేందుకు అమలు చేస్తున్న మిషన్? ఫర్? ఎలిమినేషన్? ఆఫ్? పావర్టీ ఇన్? మున్సిపల్? ఏరియాస్? (మెప్మా)లో అవినీతి విపరీతంగా పెరిగిపోతోంది. ఈ విషయమై ఫిర్యాదులు అందిన తర్వాత జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు జరిపిన విచారణలో ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమదాకా వస్తే దొరికిపోతామనే భయంతో రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తమైన అవినీతి సిబ్బంది ఏకంగా రూ.40 కోట్లను బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం గమనార్హం. దీంతో రుణాల మంజూరు ప్రక్రియను పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్నారు.పట్టణ ప్రాంతాల్లోని పేద మహిళలు సంఘాలుగా ఏర్పడి దరఖాస్తు చేసుకుంటే బ్యాంకులు వారికి రుణాలు అందిస్తాయి. వారు వాటిలో చిన్న వ్యాపారాలు చేసుకుని ఉపాధి అవకాశాలు పొందవచ్చు. ఈ రుణాల మంజూరు ప్రక్రియలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీవోలు) కీలక పాత్ర పోషిస్తారు. ఈ సంఘాల సూక్ష్మ రుణ ప్రణాళిక (మైక్రో క్రెడిట్? ప్లాన్?)లను రూపొందించడంలో, వాటిని అధికారులకు సమర్పించడంలో, వారి ఆమోదం పొందిన తర్వాత బ్యాంకుల ద్వారా రుణాలు



ఇప్పించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తారు. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కొందరు సీవోలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు.తమకు వాటా ఇస్తామని చెప్పే సంఘాలకు మాత్రమే రుణాలు ఇప్పిస్తున్నారు. అసలు పని చేయని వాటికి కూడా రుణాలు మంజూరు చేయిస్తున్నారు. కొంతమంది సీవోలు పొదుపు సొసైటీలకు రుణాలు మంజూరు చేయిస్తున్నారు. అయితే వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. ఫలితంగా దీనికి సంబంధించిన రుణాల గురించి అధికారులకు తెలియడం లేదు. ఈ సొమ్మును నిబంధనలకు విరుద్ధంగా వినియోగించుకోవాలన్నదే వీరి ఉద్దేశం.ఇంకోవైపు కొందరు సీవోలు మూసివేసిన, ఉనికిలో లేని సంఘాలకు నకిలీ పత్రాలతో రుణాలు ఇప్పించారు. ఉదాహరణకు సరూర్‌నగర్ సర్కిల్‌లో 2,241 సంఘాలు ఉండగా, వాటిలో 1,897 ఉనికిలో ఉన్నాయి. 310 సంఘాలు పని చేయడం లేదు. 34 డిఫాల్ట్ జాబితాలో ఉన్నాయి. ఎల్?బీనగర్ పరిధిలో 1,953 సంఘాలకు 1,783 క్రియాశీలకంగా ఉండగ 118 పని చేయడం లేదు, 52 డిఫాల్ట్ అయ్యాయి. హయత్‌నగర్ సర్కిల్? పరిధిలోని 1,904 సంఘాలలో 1,395 క్రియాశీలంగా ఉన్నాయి, 469 పనిచేయడం లేదు, 40 డిఫాల్ట్ అయ్యాయి.వాస్తవానికి పనిచేయని, డిఫాల్ట్ అయిన సంఘాలకు రుణాలు ఇవ్వకూడదు. అయితే అధికారులు అప్రమత్తమై అలాంటి సంఘాలకు రుణాల మంజూరుపై రాష్ట్రవ్యాప్త విచారణకు ఆదేశించగా వందలాది పొదుపు సంఘాల నుంచి రూ. 40 కోట్లు బ్యాంకుల్లో తిరిగి జమ అయినట్లు తెలుస్తోంది. చాలా మంది సీవోలు ఒకే సర్కిల్‌లో చాలా కాలంగా పనిచేస్తుండటంతో అక్కడి సంఘాల వారు, బ్యాంకుల సిబ్బందితో పరిచయాలు పెంచుకున్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..